ఆర్‌టిసి బస్సుకు తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - సీతానగరం

రామచంద్రపురం ఏటుగట్టుపై వెళ్తున్న ఆర్‌టిసి బస్సుకు పెను ప్రమాదం తప్పింది. రాజమహేంద్రవరం నుంచి పురుషోత్తపట్నం వెళ్తన్న ఆర్‌టిసి బస్సు అదుపు తప్పి కాలువగట్టుపైనుంచి ఒరిగిపోయింది. డ్రైవర్ బ్రేకులు వేయడంతో ప్రయాణికులందరూ సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు.

సమ్మర్ అలవెన్స్‌కు మంగళం

- కేంద్ర ప్రభుత్వ విధానాలతో రెండేళ్లుగా చెల్లింపులు నిల్
- ఉపాధి కూలీలకు తప్పని పని భారం
- ఈ ఏడాదైనా అందించాలని వినతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉపాధి హామీ కార్మికులకు వేసవిలో అందించే సమ్మర్ అలవెన్సులకు కేంద్ర ప్రభుత్వం రెండేళ్లుగా మంగళం పలికింది. ప్రతియేటా వేసవి నేపథ్యంలో నాలుగు నెలల పాటు ఉపాధి హామీ కూలీలకు సమ్మర్ అలవెన్సులు చట్టం ప్రకారం అందించాలని ఉంది. వేసవి నేపథ్యంలో పనిగంటలు తగ్గించి వేసవి అలవెన్స్‌ను ప్రభుత్వం అందిస్తుంది. ఆ విధంగా ఫిబ్రవరిలో 20 శాతం, మార్చి 25 శాతం, ఏప్రిల్, మే 30 శాతం, జూన్‌లో 20 శాతం సమ్మర్ అలవెన్స్ అందించేవారు. అయా రాష్ట్రాలు ఏర్పాటు చేసుకున్న సాఫ్ట్‌వేర్ ద్వారా అలవెన్స్ వివరాలు పొందుపర్చేవారు. కేంద్ర ప్రభుత్వమే స్వయంగా రూపొందించిన ఎన్ఐసి సాఫ్ట్‌వేర్ ద్వారా పనులు చేపడుతున్న క్రమంలో సమ్మర్ అలవెన్స్ ఆప్షన్ లేదు. కార్మిక సంఘాల నాయకులు అధికారులను ప్రశ్నిస్తే ఉదయం 6 గంటలకే పనులు ప్రారంభించి 11 గంటలకు ముగిస్తామని సమాధానం చెప్పుకొచ్చారు. అయితే ఆచరణలో భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. ఫొటో అప్‌లోడ్ సమస్యల కారణంగా ఉపాధి కూలీలు పని ముగించుకుని తిరిగి ఇంటికి చేరుకునే నాటికి మధ్యాహ్నం 2 గంటలవుతుంది. వేసవిలో పనులు చేస్తున్నప్పటికీ సమ్మర్ అలవెన్స్‌లు అందించడంలేదని కార్మికులు వాపోతున్నారు. ఉపాధి పనుల కల్పన లో కేంద్ర ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాల ఫలితమేనని స్పష్టమవుతుంది.

జిల్లాలో ఆరు లక్షల పైగా జాబ్ కార్డులు

జిల్లాలో 1.89 లక్షల జాబ్ కార్డులు ఉన్నాయి. గ్రామాల్లో వ్యవసాయ కార్మికులతో పాటు పట్టభద్రులైన నిరుద్యోగులైన యువత కూడా ఈ పథకం ద్వారా ఉపాధి పొందుతున్నారు. ఉపాధి పనులకు సంబంధించిన సాఫ్ట్‌వేర్ 2022 నుంచి కేంద్ర కనుసన్నల్లోకి వెళ్లిన విషయం విదితమే. ఉపాధిపనులు గుర్తించడం నుంచి మార్పులు, చేర్పుల వరకు కేంద్ర ప్రభుత్వమే స్వయంగా పర్యవేక్షిస్తోంది. అప్పటి వరకూ వినియోగించిన టిజిఎ సాఫ్ట్ వేర్ స్థానంలో నేషనల్ ఎన్‌పర్‌మెటిక్ సెంటర్ (ఐఎన్ఐసి) సర్వర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీని ద్వారానే ఉపాధిహామీ పనులు వివరాలు పొందుపరుస్తూ పనులు నిర్వహిస్తున్నారు. కరోనా నియంత్రణలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన లాక్ డౌన్ జన జీవనాన్ని పూర్తిగా స్తంభింప చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో గడిచిన రెండేళ్లలో గ్రామాలలో కూలీలకు ఉపాధి పనులు కల్పించడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఈ పనులే కీలక భూమికను పోషించాయి.

ఉపాధి చట్టానికి తూట్లు

గ్రామీణ ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించాలని వామపక్ష పార్టీలు పోరాడి సాధించిన ఉపాధి చట్టానికి గత కాంగ్రెస్ ప్రభుత్వ, ప్రస్తుత బీజేపీ అమలులో తూట్లు పొడుస్తున్నాయి. కేంద్ర బడ్జెట్లో నిధుల కోత ప్రతియేటా పరిపాటిగా మారింది. అధికార యంత్రాంగం నిర్లక్ష్యం మరో కారణంగా తెలుస్తుంది. అవినీతి అక్రమాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. ఉపాధి హామీ చట్టం ప్రకారం ఎవరైనా కూలీ పని అడిగిన 14 రోజుల్లో పని కల్పించాల్సి ఉంటుంది. లేని పక్షంలో నిరుద్యోగ భృతి చెల్లించాలి. కానీ గ్రామాల్లో నిబంధనలు సక్రమంగా అమలు కావడం లేదు. నూతన విధానం ద్వారా ప్రతీ పనికి జియోట్యాగింగ్ చేసిన తర్వాత నే పనులను ప్రారంభిస్తున్నారు. ఉపాధిహామీలో వస్తున్న మార్పులు, అలవెన్సులు ఆప్షన్ లేకపోవడంతో ఉపాధి కూలీలు నిరాశ చెందుతున్నారు.

సమ్మర్ అలవెన్సులు పునరుద్ధరించాలి

ఉపాధి పనులు వేసవిలో కొంత ఇబ్బందులు ఉంటాయి. పనులు వేగంగా చేయడం సాధ్యం కాదు. ఈ పరిస్థితుల్లో సమ్మర్ అలవెన్సులు చెల్లించడంతో కొంత ఊరట లభించేది. పట్టణాల్లో కూలికి వెళ్తే కనీసంగా రూ.600కుపై వేతనం వస్తుంది. ఉపాధి పనులకు రూ.200 మించి రావటంలేదు. ప్రభుత్వం పునరాలోచించాలి కూలి రేట్లు పెంచాలి. అదే విధంగా సమ్మర్ అలవెన్సుల చెల్లింపులు తిరిగి ప్రారంభించాలి.

- జి.నాగబాబు ఉపాధి కార్మికుడు, పిట్టల వేమవరం, పెరవలి మండలం

కనీస సౌకర్యాలూ లేవు...

కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలేదు. టెంట్లు లేకపోవటంతో చెట్ల కిందే సేద తీరుతున్నాము. ఉదయం 6 గంటలకు ఉపాధి పనులకు వస్తే తిరిగి ఇంటికి చేరుకునే నాటికి మధ్యాహ్నం 2 గంటలకు ఇంటికి చేరుతున్నాము. రోజు కూలి రూ.200 మాత్రమే వస్తుంది. నర్సరీలలో పనులకు వెళ్లిన ఆడవారికి రోజు కూలీ రూ.400 పై మాటే. ఉపాధి కూలీలకు కనీసం రూ.300 చెల్లించేలా ప్రభుత్వం పునరాలోచించాలి. అదే విధంగా పని ప్రదేశాలలో సౌకర్యాలు కల్పించాలి. గతంలో ఇచ్చినట్లుగానే వేసవి అలవెన్సులు ఇవ్వటంతో పాటు మజ్జిగ పంపిణీ చేయాలి.

-ఎస్ విజయలక్ష్మి ఉపాధి కూలీ. కొవ్వూరు, కొవ్వూరుమండలం

విద్యార్థులకు విద్యాదీవెన చెక్కును అందిస్తున్న కలెక్టర్ మాధవీలత

31,926 మందికి విద్యాదీవెన

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో 2023-24 ఏడాదికి సంబంధించి 31,926 విద్యార్థులకు వసతి దీవెనలో భాగంగా రూ.24,09,39,718 నిధులను విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలకు జమ చేశామని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. శుక్రవారం కృష్ణా జిల్లా పామర్రులో వసతి దీవెన నిధులను ముఖ్యమంత్రి జగన్ డిబిటి ద్వారా బదిలీ చేశారన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతేడాది 2022-23నకు సంబంధించి జగనన్న విద్యా దీవెన కింద నాలుగు విడతల్లో రూ.92.18 కోట్లు విద్యార్థుల తల్లుల జాయింట్ ఖాతాలో జమ చేశామన్నారు. ఈ ఏడాది షెడ్యూల్ కులాలకు చెందిన 6,506 మంది విద్యార్థులకు చెందిన 5,909 తల్లుల ఖాతాలో రూ.4,48,07,032, షెడ్యూల్ తెగలకు చెందిన 177 మంది విద్యార్థులకు చెందిన 156 మంది తల్లుల ఖాతాలో రూ.10,37,877, వెనుకబడిన తరగతులకు చెందిన 14,050 మంది విద్యార్థులకు చెందిన 12,554 తల్లుల ఖాతాలో రూ.10,26,09,195, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన 3,583 మంది విద్యార్థులకు చెందిన 3,309 మంది తల్లుల ఖాతాలో రూ.3,43,01,761, ముస్లిం మైనారిటీలకి చెందిన 675 మంది విద్యార్థులకు చెందిన 610 మంది తల్లుల ఖాతాలో రూ.54,24,805, 6,781 మంది కాపు విద్యార్థులకు చెందిన 6,409 మంది తల్లుల ఖాతాలో రూ.5,15,44,424, క్రిస్టియన్ మైనారిటీలకు చెందిన 154 మంది విద్యార్థుల కు చెందిన 153 మంది తల్లుల ఖాతాలో రూ.12,14,624 జమ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎం.సందీప్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కెఎస్.జ్యోతి, జిల్లా బిసి సంక్షేమ అధికారి పిఎస్.రమేష్ పాల్గొన్నారు.

జిఎస్‌టి కట్టకుంటే కేసులు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిఎస్‌టి ఎగవేతదారులపై కేసులు నమోదు చేస్తామని రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్‌పి కెఎస్ఎస్‌వి.సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం జిఎస్‌టి ఎగవేతకు సంబంధించిన విశ్వసనీయ సమాచారం మేరకు రాజమహేంద్రవరం కెవిఆర్.స్వామి రోడ్డులో గల రాజ్ గురు స్పేర్స్ షాపును తనికీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్ గురు స్పేర్స్ షాపునకు సంబంధించి 4 ప్రదేశాలలో స్టాక్ వెరిఫికేషన్ చేశామన్నారు. ఇందులో రూ.1,52,41,352 విలువైన మొత్తం 10,805 వస్తువులు గుర్తించామన్నారు. కొన్ని ప్యాకేజీలకు ఎంఆర్‌పి లేవన్నారు. షాపులో స్టార్ రిజిస్టర్లు, ఇతర రిజిస్టర్లు లేనట్టు గుర్తించామన్నారు. బిల్లు పుస్తకాలు, ఇన్‌వాయిస్‌ల ఫైల్స్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఐదు కేసులు నమోదు చేశారని వివరించారు. అలాగే నిడదవోలు మండలం గోపవరం గ్రామంలో 'టి-కేఫ్ హోటల్‌లో తనిఖీలు నిర్వహించగా 5 డొమెస్టిక్ సిలిండర్లను గుర్తించామన్నారు. యజమాని దొడ్ల చిన్న మల్లయ్యపై కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ అధికారులు ముత్యాలు నాయుడు, శ్రీనివాసరెడ్డి, భార్గవ మహేష్, లక్ష్మీనారాయణ, లీగల్ మెట్రాలజీ,కమర్షియల్ ట్యాక్స్ అధికారులు, విజిలెన్స్ అధికారి జగన్నాథరెడ్డి, రెవెన్యూ, సివిల్ సప్లయీస్ అధికారులు పాల్గొన్నారు.

85 పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలో 85 పోలింగ్ కేంద్రాల పేర్లను మార్పు చేశామని జెసి తేజ్ భరత్ తెలిపారు. శుక్రవారం ఆయన చాంబర్‌లో పిఎస్‌ల రేషనలైజేషన్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించే క్రమంలో నియోజక వర్గం పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్)పై రాజకీయ పార్టీల సమక్షంలో నిర్ణయం తీసుకున్నామన్నారు. రూరల్ పరిధిలో 264 పోలింగ్ కేంద్రాల్లో 85 పోలింగ్ కేంద్రాల పేర్ల మార్పులు, చేర్పులు చేసినట్లుగా తెలిపారు. 1,500 పైబడి ఓటర్లు కలిగిన మూడూ పోలింగ్ కేంద్రాలను ఎ,బిగా వర్గీకరణ చేసేందుకు ప్రతిపాదన చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలు 17, 30, 31లని 17ఎ, బి, 30ఎ, బి , 31ఎ, బి గా ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల ప్రతినిధులు బి.మురళీధర్, టి.విష్ణుమూర్తి, వై.యేసు, కె.వెంకటేష్, కె.రామకృష్ణ, వి.కొండలరావు, తహశీల్దార్ వైకెవి.అప్పారావు, డిటి ఎమ్‌కె.సుధీర్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపిలోకి ముత్యాల శ్రీనివాస్

ప్రజాశక్తి- గోకవరం

కాకినాడ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ ఆధ్వర్యంలో శుక్రవారం కాకినాడలో సోషల్ మీడియా కోఆర్డినేటర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గోకవరానికి చెందిన సీనియర్ నాయకులు ముత్యాల శ్రీనివాస్‌కు చలమలశెట్టి వైసిపి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మొదటి రోజు 588 మంది గైర్హాజరు

- 52 కేంద్రాల్లో ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు
- కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధింపు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఇంటర్మీడియెట్ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోఉ జిల్లా వ్యాప్తంగా 588 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. తొలి రోజు మొదటి సంవత్సరం జనరల్ విభాగం విద్యార్థులుకు తెలుగు, హిందీ, సంస్కృతం పరీక్షలు జరిగాయి. ఒకేషనల్ విభాగం విద్యార్థులకు జిఎఫ్‌సి-1 పరీక్షలను నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 52 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షకు 21,738 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 588 మంది గైర్హాజరయ్యారు జనరల్ విభాగంలో 19,737 మందికి 19,309 మంది విద్యార్థులు హాజరయ్యారు. 428 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 2,001 మందికి 1,851 మంది హాజరయ్యారు. 150 మంది గైర్హాజరయ్యారు. జిల్లాలోని 26 పరీక్షా కేంద్రాలను ఆర్ఐఒ ఇతర ఉన్నతాధికారులు పర్యవేక్షించారు.

పరీక్ష గదుల నెంబర్లను చూసుకుంటున్న విద్యార్థినులు

తాళ్లపూడి : ఇంటర్ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. మండలంలోని వేగేశ్వరపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రంలో 215 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 204 మంది హాజరయ్యారన్నారు. 11మంది గైర్హాజరయ్యారని ప్రిన్సిపల్ గౌరీనాథ్ తెలిపారు. ఈనెల 20వరకూ పరీక్షలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.

చాగల్లు : శ్రీ వెలగపూడి రామకృష్ణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలకు 268 మందికి 267 మంది హాజరయ్యారని ప్రిన్సిపల్ పావని తెలిపారు.

గోపాలపురం : డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల ఆశ్రమ బాలికల పాఠశాల, శ్రీగౌతమి జూనియర్ కళాశాలలో జరిగిన మొదటి రోజు ఇంటర్మీడియట్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మొదటి రోజు 537 మందికి 521 మంది హాజరయ్యారని, 16 మంది గైర్హాజరయ్యారని సిఎస్ టి.ఉమాదేవి, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు సివివి.సాంబశివరావు, వై.రత్నరాజు తెలిపారు. శ్రీ గౌతమీ జూనియర్ కళాశాలలో మొదటి రోజు 395 మందికి 374 మంది హాజరయ్యారని, 21 మంది గైర్హాజరయ్యారని సిఎస్ సివి.రమణ, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ కె.దుర్గారావు తెలిపారు.

ఎంఎల్‌ఎ సత్తి సూర్యనారాయణరెడ్డి ఇంటి వద్ద వైసిపి నాయకులు, కార్యకర్తలు

'నల్లమిల్లి' పెద్ద అవినీతి పరుడు

ఎంఎల్‌ఎ డాక్టర్ సత్తి సూర్యానారాయణరెడ్డి

ప్రజాశక్తి - బిక్కవోలు

అనపర్తి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పెద్ద అవినీతి పరుడు అని అనపర్తి ఎంఎల్‌ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి విమర్శించారు. తనపై చేసిన అవినీతి ఆరోపణలపై బహిరంగ చర్చ నేపథ్యంలో శుక్రవారం ఉదయం నుంచి వైసిపి నాయకులు, కార్యకర్తలు ఎంఎల్‌ఎ నివాసానికి చేరుకున్నారు. ఇంతలో రామకృష్ణారెడ్డిని పోలీసులు అరెస్టు చేయడంతో చర్చ జరుగలేదు. ఈ సందర్భంగా భారీగా తరలి వచ్చిన కార్యకర్తలను ఉద్దేశించి ఎంఎల్‌ఎ మాట్లాడారు. తనపై నమ్మకంతో భారీగా తరలొచ్చిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ర్యాలీలకు, సభలకు పక్క నియోజవర్గాల నుంచి జనాలని రప్పించే సంస్కృతి తనది కాదన్నారు.

ఎన్నికల కౌంటింగ్ కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి -రాజానగరం

నన్నయ్య యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, ఎస్‌పి పి.జగదీష్, నియోజక వర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత పలు సూచనలు చేశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు పోలింగ్ జరిగిన అనంతరం ఏడు నియోజక వర్గాల వారీగా బ్యాలెట్ యూనిట్స్ అత్యంత భద్రత మధ్య నన్నయ్య యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌లకు చేర్చుతామన్నారు. ఆ మేరకు రిటర్నింగ్ అధికారులు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. బ్యాలెట్ యూనిట్స్ తీసుకుని, కౌంటింగ్ జరిపే రోజు వరకూ ఏఏ పనులు చేపట్టాలి అనే అంశాలపై రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకొని, ట్రైల్ నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. రిసెప్షన్ కేంద్రం నుంచి స్ట్రాంగ్ రూమ్‌కు అక్కడి నుంచి కౌంటింగ్ జరిపే రోజున నియోజక వర్గం కౌంటింగ్ కేంద్రానికి, తదుపరి తిరిగి స్ట్రాంగ్ రూమ్‌కి చేరే వరకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు కచ్చితంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవడంపై నివేదిక అందించాలని ఆదేశించారు. ఎస్‌పి జగదీష్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు మూడెంచెల భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రూట్ మ్యాప్‌పై వివరాలను అందించారు. వారి వెంట జెసి ఎన్. తేజ్ భరత్, మునిసిపల్ కమిషనర్ కె.దినేష్‌కుమార్, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్, డిఆర్ఒ జి.నరసింహులు, ఆర్‌డిఒ ఎ.చైత్రవర్షిణి తదితరులున్నారు.

సూచనలు ఇస్తున్న కలెక్టర్ మాధవీలత

ఆదర్శలో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-గోకవరం

కొత్తపల్లి ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ 4వ సంవత్సరం, బి ఫార్మసీ, 2వ సంవత్సరం, డిఫార్మసీ చదువుతున్న విద్యార్థులకు విజయవాడ గన్నవరంలో గల ఇన్ఫోక్యూరీస్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మోహన్ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలను శుక్రవారం నిర్వమించారు. కళాశాల చైర్మన్ కనకరాజు అధ్యక్షతన జరిగి ఈ కార్యక్రమంలో సెక్రటరీ నాగమణి మాట్లాడారు. అదర్శలో మొదటి సారి సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగావకాశాల కోసం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మోహన్ మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులకు మంచి ప్యాకేజీతో ఉద్యోగాలు ఉంటాయన్నారు. 72 మంది విద్యార్థులు పాల్గొన్నారని వైస్ ప్రిన్సిపల్ సుజిని తెలిపారు. 10మంది విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. ఎంపికైన వారిని చైర్మన్ కనకరాజు, సెక్రటరీ నాగమణి, కోఆర్డినేటర్ శ్రీనివాస్, అధ్యాపక బృందం, అభినందించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ దీపక్, కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ఎంఇఒకి పలువురి అభినందన

ప్రజాశక్తి- కడియం

కడియం మండల నూతన విద్యాశాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎంఎస్.మణికుమార్‌ను శుక్రవారం పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని కోరుకొండ గవర్నమెంట్ హై స్కూల్లో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న మణికుమార్ ఉద్యోగోన్నతిపై కడియం ఎంఇఒగా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఎంఇఒ-2 ఏడిద నాగేశ్వరావు, ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మణరావు, మండల అధ్యక్షులు సబ్బతి శ్రీనివాస్, వైఎస్ఆర్‌టిఎ రాష్ట్ర నాయకులు కె.జయరాజు, సతీష్‌బాబు, ఎంఆర్‌సి సిబ్బంది తదితరులు నూతన ఎంఇఒకు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

కార్టూ'నిజం'



ఖేలో ఇండియాలో నన్నయ్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - రాజానగరం

ఖేలో ఇండియా ఆలిండియా స్థాయి యూనివర్సిటీ గేమ్స్‌లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ విద్యార్థులు ప్రతిభ కనబరచి రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించారని విసి కె.పద్మరాజు తెలిపారు. శుక్రవారం యూనివర్సిటీ విసి కార్యాలయంలో క్రీడాకారులను అభినందించి ఆయన మెడల్స్ బహూకరించారు. విసి మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ, డి.ఆర్.కె.రెడ్డి ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్‌లో డిప్లమా ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రథమ సంవత్సరం చదువుతున్న వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులు బైరెడ్డి రాజేశ్వరి, బైరెడ్డి చంద్రిక ప్రతిభ కనబర్చి బ్రాంజ్ మెడల్స్ సాధించారన్నారు. జాతీయస్థాయిలో విశ్వవిద్యాలయానికి రెండు మెడల్స్ రావడం హర్షణీయమన్నారు. అమ్మాయిలను క్రీడల్లో ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను, కోచ్‌లను విసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుబ్బారావు, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ బి.రామ్ గోపాల్, పీడీ డాక్టర్ బి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. **రైటప్..**

పతకాలు సాధించిన విద్యార్థినులతో విసి పద్మరాజు, రిజిస్ట్రార్ తదితరులు

సచివాలయాల ద్వారా అన్ని రకాల సేవలు

ప్రజాశక్తి - గోపాలపురం

గామస్థాయిలోనే అన్ని రకాల సేవలను అందించేందుకు సచివాలయాలు, ఆర్‌బికెలు ఎంతగానో ఉపయోగపడతాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని వెంకటాయపాలెంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం నూతన భవనాలను సర్పంచ్ మేక సతీష్‌బాబు ఆధ్వర్యంలో ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ, జడ్‌పిటిసి సభ్యులు కె.లలిత సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ ప్రజల పక్షపాతి అని అన్నారు. సచివాలయాల ద్వారా అన్ని రకాల సేవలు అందుతాయన్నారు. ఆర్‌బికెలు రైతులకు అండగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వల్లమూడి రాజేంద్ర, పంచాయతీ కార్యదర్శి ఫాతిమా, బొమ్మిన నాగరాజు, పెనుగొండ బాలాజీ, పైడి శిరీష, పోతిరెడ్డి నాగరాజు, ముల్లంగి శ్రీనివాసరెడ్డి, కాకులపాటి శ్రీను సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపిపి, జడ్‌పిటిసి, సర్పంచ్ తదితరులు

చొల్లంగి వారి వివాహ రిసెప్షన్‌లో మంత్రి వేణు

రాజమహేంద్రవరం రూరల్ : రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరంలోని వైసిపి బిసి సెల్ జిల్లా కార్యదర్శి డాక్టర్ చొల్లంగి సత్యగిరి సోదరుడు సునీల్ వివాహ రిసెప్షన్‌లో మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. ఆయన వెంట వైసిపి యువ నాయకుడు ఆకుల ఆకుల విజయ్‌కుమార్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ముద్దాల అను క్రిస్టియన్ మైనారిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోలి దేవకుమార్, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి శ్రీరంగం బాలరాజు, నాయకులు గునిపే అశోక్, సచివాలయం కన్వీనర్లు ముత్యాల జాన్, ఒంటెద్దు కృష్ణ, పేర్ల దుర్గాప్రసాద్, గూటం రాజు, నంబూరి రవి, కళ్యాణి రెడ్డి పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

అగ్ని ప్రమాదంలో దగ్ధమవుతున్న దుకాణం

రాజోలులో భారీ అగ్ని ప్రమాదం

రూ.50 లక్షల ఆస్తి నష్టం

ప్రజాశక్తి-రాజోలు

రాజోలు వశిష్ఠ గోదావరి పుష్కర ఘాట్ సమీపంలో గ్రంధి నాగ వెంకట సుబ్బారావుకు చెందిన కనకం ఫాన్సీ అండ్ జనరల్ స్టోర్స్‌లో శుక్రవారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. సుమారు రూ.50 లక్షల విలువ చేసే కిరాణా, ఫాన్సీ సరుకులు పూర్తిగా కాలి దగ్ధం అయ్యాయి.ప్రమాదం జరిగిన సమయంలో రాజోలు అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించినా ఫైర్ ఇంజన్ డ్రైవర్ లేని కారణంగా పాలకొల్లు నుంచి, ఒఎన్‌జిసి నుంచి ఫైర్ ఇంజిన్లు రప్పించారు. అప్పటికే షాపు రెండో అంతస్తులోకి మంటలు వ్యాపించి సరుకులన్నీ పూర్తిగా కాలి బూడిదయ్యాయి.జిల్లా అగ్నిమాపక అధికారి ఎస్.పార్థ సారథి, పాలకొల్లు అసిస్టెంట్ డిస్టిక్ అగ్నిమాపక అధికారి,రాజోలు ఇంఛార్జి అగ్నిమాపక అధికారి బి.బాలకష్ణ సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. సార్క్ సర్క్యూట్ కారణంగానే ఈప్రమాదం జరిగిందని అన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగి వంతెన సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించగా మరొక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. కాకినాడ వైపు నుంచి వస్తున్న కారు, యానాం వైపు నుంచి కాకినాడ వెళుతున్న బైకు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో బైకుపై ఉన్న సామర్లకోట మండలం హుస్సేన్‌పురం గ్రామానికి చెందిన బచ్చల రాహుల్ (27) అక్కడికక్కడే మరణించాడు. కాకినాడ సర్పవరానికి చెందిన బల్ల సునీల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని స్థానికులు 108లో కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. కోరంగి ఎస్ఐ రవికుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పేకాడుతున్న ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం మీనానగరం గ్రామ శివారులో శుక్రవారం మధ్యాహ్నం పేకాడుతున్న ముగ్గురిని అరెస్టు చేశామని ఎస్ఐ పి.నాగరాజు తెలిపారు. వారి నుంచి రూ.4,100 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేశామని తెలిపారు. మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గంజాయి పట్టుకున్న పోలీసులు

4.5 కేజీల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి - గోపాలపురం

అక్రమంగా లారీలో తరలిస్తున్న 4.5 కేజీల గంజాయిని జగన్నాథపురం చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ కె.సతీష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జగన్నాథపురం చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు చేపట్టామన్నారు. వీటిని చూసి పారిపోవడానికి ప్రయత్నించిన గంజాయి స్మగ్లర్లను పట్టుకున్నట్లు తెలిపారు. విశాఖ జిల్లా నుంచి కర్ణాటక రాష్ట్రానికి వెళుతున్న లారీలో ఇద్దరు వ్యక్తులు రెండు బ్యాగుల్లో నాలుగున్నర కేజీల గంజాయిని తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. గంజాయిని సీజ్ చేసి అరెస్టు చేశామని తెలిపారుర. సిఐ పి.బాలసురేష్‌బాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్ బ్యాటరీల దొంగ అరెస్ట్

ప్రజాశక్తి- కడియం

ట్రాక్టర్ బ్యాటరీల చోరీకి పాల్పడుతున్న దొంగ ఎట్టకేలకు కడియం పోలీస్‌లకు చిక్కాడు. సిఐ తులసీధర్ తెలిపిన వివరాల మేరకు తణుకు సమీపంలోని పయటపల్రు గ్రామానికి చెందిన మంగిన శ్రీనివాసరావు హైవే పక్కన ఉండే ట్రాక్టర్ల బ్యాటరీలను దొంగిలిస్తూ వాటిని కారుపై తరలిస్తున్నాడు. ఇటీవల ఈ చోరీలు పెరగడంతో పోలీసులు దృష్టి సారించారు. ఓ చిన్నకారు తరచు నెంబర్లను మారుస్తూ రాజమహేంద్రవరం పరిసరాల్లో తిరుగుతూ ఉండడాన్ని గుర్తించారు. ఎస్ఐ నాగప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ సురేష్, కానిస్టేబుల్స్ రవి, కుమార్ చాకచక్యంగా వ్యవహరించి వేమగిరి హైవే వద్ద చోరీలకు పాల్పడుతున్న శ్రీనివాసరావును అరెస్ట్ చేణశారు. కారును స్వాధీనం చేసుకున్నారు. శ్రీనివాసరావుకు కడియం శేఖర్ అనే వ్యక్తి ఈ చోరీల్లో సహకరిస్తున్నట్లు విచారణలో తెలిసిందని, అతని కోసం గాలిస్తున్నామని సిఐ తెలిపారు.

యువతకు ఉపాధి అవకాశాలే లక్ష్యం

ప్రజాశక్తి - పెద్దాపురం

పరిశ్రమల ఏర్పాటు, యువతకి ఉపాధి అవకాశాలే లక్ష్యంగా పని చేస్తామని వైసిపి ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ అన్నారు. స్థానిక సుధా ఫ్యాక్టరీ సమీపంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన 'మేము సిద్ధం మా బూత్ సిద్ధం' సభలో ఆయన ప్రసంగించారు. పెద్దాపురం వైసిపి అభ్యర్థి దవులూరి దొరబాబు అధ్యక్షతన జరిగిన ఈ సభలో చీకట్ల కిషోర్, జక్కంపూడి గణేష్, దవులూరి సుబ్బారావు, అయ్యారక ఆవాల రాజేశ్వరి, లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, గంగిరెడ్డి అరుణ, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, ఊబా జాన్ మోసెస్, ఎంపిపిలు పెంకే సత్యవతి, బొబ్బరాడ సత్తిబాబు, జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, మోరంపూడి రంగా, మేడిశెట్టి వీరభద్రం, బంగారు కృష్ణ, ఆవాల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వం రైతు పక్షపాతి : మంత్రి వనిత

ప్రజాశక్తి -దేవరపల్లి

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం రైతు పక్షపాతి అని హోం మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. దేవరపల్లి మండలం గౌరీపట్నంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విత్తు నుంచి పంట విక్రయం వరకూ రైతులకు జగనన్న ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో విస్తారంగా పండిన ధాన్యాన్ని మంచి గిట్టుబాటు ధరతో ఆర్‌బికెల ద్వారా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. నవరత్నాలలో భాగంగా రైతు భరోసా సాయం కింద దేశంలో ఎక్కడా లేనివిధంగా కౌలు రైతులకు సైతం సంవత్సరానికి రూ.13,500 చొప్పున అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవం చేస్తున్న మంత్రి తానేటి వనిత

20 వరకూ ఇంటింటా సర్వే

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఎంఎస్ఎంఇ గుర్తింపు కోసం మార్చి 1 నుంచి 20 వరకూ ఇంటింటా సర్వే నిర్వహించనున్నామని కలెక్టర్ కె.మాధవీలత తెలిపారు. ర్యాంప్ స్కీములో భాగంగా తయారీ, సేవ, వాణిజ్య రంగాల్లోని అన్ని ఎంఎస్ఎంఇలను గుర్తిస్తామన్నారు. సర్వే ద్వారా సేకరించిన డేటా డిజిటల్ ప్లాట్ ఫామ్ లోనికి తీసుకువచ్చి ఎపి ఎంఎస్ఎంఇ-1 పోర్టల్‌కు అనుసంధానిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పట్టణ ప్రాంతాల్లో వార్డ్ అమెనిటీ సెక్రటరీస్ ఆధ్వర్యంలో ఈ సర్వే జరుగుతుందన్నారు. ఈ సర్వేను పట్టణ గ్రామీణ ప్రాంతాల అధికారుల పర్యవేక్షణ చేస్తారని జిల్లా పరిశ్రమల అధికారి బి.వెంకటేశ్వరరావు తెలిపారు. వాలంటీర్ల ద్వారా సేకరించిన డేటా ఎంట్రీ చేసేందుకు మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలకు ఆదేశాలు జారీ చేశామన్నారు. సర్వేకు సంబంధించి MSME Survey & Support అనే మొబైల్ యాప్‌ను రూపొందించామన్నారు. జిల్లాలోని ఎంఎస్ఎంఇ అసోసియేషన్లు, ఇతర పరిశ్రమల అసోసియేషన్లు, వర్తక, వాణిజ్య సంఘాలు సర్వేకు సహకరించాలన్నారు.

పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని వైసిపి నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం గోకవరం పంచాయతీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. మండలంలో 41 బూత్‌ల్లో ఐదేళ్లలోపు 6,412 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారన్నారు. 174 మంది వైద్య సిబ్బంది ఇందులో పాల్గొంటారన్నా తెలిపారు. ఈ మేరకు పల్స్ పోలియో పోస్టర్లను వైసిపి నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్‌పర్సన్ దాసరి చిన్నబాబు, వైసిపి నాయకులు సుంకర వీరబాబు, వరసాల ప్రసాద్, టి.శివాజీ, పులపర్తి బుజ్జి, ఇఒపిఆర్‌డి రాజేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ టంకాల శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చాగల్లు : పల్స్‌పోలియోపై రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు సభ్యులు, బ్రాహ్మణగూడెం ఇంట్రాక్ట్ క్లబ్ మహిళా సభ్యుల అధ్వర్యంలో బ్రాహ్మణగూడెం గ్రామంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు కీర్తి ఆంజనేయులు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ పొలదాసు శ్రీనివాసరావు, యాసరపు రామకృష్ణ, గుంటుపల్లి శివకుమార్, కాళ్ల రాంబాబు, పొన్నా సుబ్రహ్మణ్యం, గోపిరెడ్డి శ్రీనివాస్, హెచ్ఎం టి.విజయ్‌కుమర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

మురమండలో 'ప్రభాత్ పోషణ్ సాథీ'

ప్రజాశక్తి-కడియం

మండలంలోని మురమండ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ వారి సామాజిక బాధ్యతలో భాగంగా, అమెరికన్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 'ప్రభాత్ పోషణ్ సాథీ' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు బాలికలకు జీవితం చక్రంలోని దశలు, పోషణ, రక్తహీనత, రుతుస్రావం, వ్యక్తిగత శుభ్రత, బాధ్యతాయుతమైన ప్రవర్తన, మంచి స్పర్శ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బొండాడ సుధ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శరీర శుభ్రతతో పాటూ పరిసరాల శుభ్రతను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.దుర్గాభవాని, ఎస్.దుర్గ, జె.వెంకటలక్ష్మి, కె.దుర్గ, కెఎం.దుర్గ, ఉపాధ్యాయుడు వివిఎస్ఎన్ బాలగంగాధర్, తదితరులు పాల్గొన్నారు

పంట నమోదు వివరాలు చూసుకోవాలి

ప్రజాశక్తి- కడియం

రబీ లేదా దాల్వా సీజన్‌కి సంబంధించి రైతు భరోసా కేంద్రాల వద్ద పంట నమోదు వివరాలు ప్రదర్శించామని, వీటిని సరిచూసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె.ద్వారకాదేవి తెలిపారు. రైతులందరూ సర్వేనెంబర్లు, పంట నమోదు అయ్యిందో లేదో సరిచూసుకోవాలన్నారు. మూడు రోజుల పాటు ఆర్‌బికెల వద్ద ఈ జాబితాను ఉంచుతారన్నారు. తేడాలుంటే ఈ మూడు రోజుల్లో సరిచేసే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు : ఎస్‌పి

గోపాలపురం : సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్‌పి పి.జగదీష్ తెలిపారు. శుక్రవారం ఆయన జగన్నాథపురం చెక్ పోస్ట్‌ను, తహశీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి మాట్లాడారు. ఎన్నికల నిమిత్తం అక్రమ మద్యం, డబ్బు తరలించకుండా అరికట్టేందుకు జగన్నాథపురంలో చెక్‌పోస్టును ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ల ప్రక్రియ శాంతియుతంగా జరిగేందుకు, చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై ఎస్ఐ సతీష్‌కుమార్‌కు సూచనలు చేశారు.

వృద్ధులు, వికలాంగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి -దేవరపల్లి

భాష్యం స్కూల్స్ చైర్మన్ భాష్యం రామకృష్ణ పుట్టినరోజు సందర్భంగా దేవరపల్లి భాష్యం స్కూల్ విద్యార్థులు గొల్లగూడెం రామలక్ష్మమ్మ వృద్ధాశ్రమాన్ని సందర్శించి వద్ధులకు, వికలాంగులకు పండ్లు, ఇతర ఆహారపదర్థాలు, దుస్తులను అందించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకుడు కాగితం భాస్కరరావు మాట్లాడుతూ భాష్యం స్కూల్స్ అధినేత జన్మదినం సందర్భంగా ఆశ్రమానికి సహకారం అదించడం అభినందనీయమన్నారు. భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ పి.పేరయ్యానాయుడు మాట్లాడుతూ పేరమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా భాష్యం రామకృష్ణ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబానా, ఉపాధ్యాయులు ఎ.శేషకుమారి, జి.కోటేశ్వరి, ఎస్.మంజుల, ఎం.అవినాష్ విద్యార్థులు పాల్గొన్నారు.

పెయింటర్స్‌ను అన్ని విధాలా ఆదుకుంటాం

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలోని పెయింటింగ్ వర్కర్స్ అందరినీ అన్ని విధాలా ఆదుకుంటామని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు అన్నారు. స్థానిక 5వ వార్డు మూలపేటలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ భవన నిర్మాణానికి ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ వర్కర్స్ అందరికీ వైసిపి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు విడదాసరి రాజా, త్సలికి సత్యభాస్కరరావు, కౌన్సిల్ కోఆప్షన్ సభ్యుడు షేక్ రఫీ, వైసిపి నాయకులు తాడి రాజశేఖర్, నాగబోయిన రాజబాబు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి -కరప

ఐదేళ్ల వయసు ఉన్న పిల్లలకు తల్లిదండ్రులంతా మార్చి 3న పల్స్ పోలియో సందర్భంగా డ్రాప్స్ వేయించాలని వైద్యాధికారులు డాక్టర్ సౌజన్య, డాక్టర్ శ్రీనివాస్ నాయక్ కోరారు. పోలియో రహిత సమాజం కోసం ప్రభుత్వం మార్చి 3న 'పల్స్ పోలియో చుక్కలు' కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు . అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 ఏళ్ల వయసు వరకు ఉన్న పిల్లల కోసం రెండు పోలియో చుక్కలు నోటి ద్వారా వేయించడం వల్ల పోలియోను నివారించవచ్చన్నారు. హైరిస్క్ ప్రాంతాలైన కారిపల్లి ఇటుకబట్టీల వద్ద, గొడ్డటిపాలెం, ఇటుక బట్టీల వద్ద, పెనుగుదురు బ్రిడ్జి వద్ద వలస వచ్చిన వారు, ఉప్పలంక వద్ద మొండిలో పడవలపై ఉన్న వారి పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారన్నారు.

ఈశ్వర్ ఫెస్ట్‌లో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గండేపల్లి

ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల సిఎస్‌సి విభాగం విద్యార్థులు గుంటూరులో ఈశ్వర్ ఇంజినీరింగ్ కాలేజ్‌లో నిర్వహించిన ఈశ్వర్ ఫెస్ట్ 2కె24లో ఉత్తమ ప్రతిభ కనబరించారు. జాతీయ స్థాయి టెక్నికల్, సాంస్కతిక విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో సరికొత్త ఆలోచనలతో అద్భుతమైన స్కిట్‌ను ప్రదర్శించి అందరి మన్ననలు పొందారు. ద్వితీయ బహుమతి సాధించడంతో పాటు నగదు బహుమతిని సొంతం చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు బాలాజీ, తరుణ్, హర్ష ప్రహర్ష్, రాహుల్, మనీషా, సాధ్వి, తరుణి, హరిత, దివ్యదేవి, అకడమిక్స్ డీన్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, విభాగాధిపతి డాక్టర్ ఎ.వానతి, సిఎస్‌సి విభాగం అధ్యాపకులను అభినందించారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు

ప్రజాశక్తి - పెద్దాపురం

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ జరిగేలా సిబ్బంది కృషి చేయాలని రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఒ జె.సీతారామారావు అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో సార్వత్రిక ఎన్నికల్లో పాల్గొనే సెక్టోరియల్, రూట్ ఆఫీసర్లకు పలు అంశాలపై నిర్వహించిన శిక్షణా శిబిరంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో సిబ్బంది తమ పనులు పక్కన పెట్టి ఎన్నికల విధుల్లో పూర్తిగా బాధ్యులవ్వాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను పూర్తిగా పాటించాలన్నారు. ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కాకూడదన్నారు. సెక్టార్ అధికారులకు, ఫ్లయింగ్ స్క్వాడ్‌కు ఎటువంటి ఫిర్యాదులు అందినా 10 నిమిషాల్లో ఎన్నికల కమిషన్‌కు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీలు జాన్ కెనడి, సీతారామారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గొల్లలగుంటలో వైసిపి సమావేశం

ప్రజాశక్తి - జగ్గంపేట

రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట నరసింహం అన్నారు. మండలంలోని గొల్లలగుంట గ్రామంలో శుక్రవారం వైసిపి నాయకుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో సాగు, తాగు నీరు సమస్య లేకుండా చేశామని ఆయన తెలిపారు. గ్రామంలో సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ రాజు, ఒమ్మి రఘురాం, అత్తులూరి సాయిబాబు, గఫూర్, గణేష్ రాజా పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-గండేపల్లి

ఐదేళ్ల పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని వైద్యాధికారి నరేష్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆయన మాట్లాడుతూ గండేపల్లి పిహెచ్‌సి పరిధిలోని అన్ని గ్రామాల్లో 2,589 మంది పిల్లలకు 26 పోలియో బూత్‌లలో పోలియో చుక్కలు వేస్తారన్నారు.

వేణును అభినందిస్తున్న ఆదిత్య సిబ్బంది

పవర్ లిఫ్టింగ్‌లో మణికంఠకు స్వర్ణం

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెంలోని ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ బిబిఎ విభాగం విద్యార్థి డి.వేణు మణికంఠ 105 కేజీల పవర్ లిఫ్టింగ్‌లో బంగారు పతకం సాధించినట్టు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.సుగుణారెడ్డి తెలిపారు. ఇటీవల కాకినాడ పిఆర్.కళాశాలలో నిర్వహించిన ఇంటర్ కొలిగేట్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించినట్టు చెప్పారు. మణికంఠ తన కెరీర్‌లో స్వర్ణం 5, వెండి 5, కాంస్యం 5 పతకాలు సాధించాడని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలోని విద్యార్థులు కేవలం చదువుకు మాత్రమే పరిమితం కాక క్రీడల్లో రాణించడానికి అవసరమైన తోడ్పాటును ప్రతి విద్యార్థికీ అందిస్తున్నామని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎ.విజయ భార్గవి, మేనేజ్మెంట్ విభాగాధిపతి ఎం.గోవర్ధన్ రెడ్డి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం.ధర్మరాజు, మణికంఠను అభినందించారు.

CHANGE OF NAME

I, undersigned **Gundabathula Setamahalakshmi** (Old Name) W/o. Srini Govindarao, R/o. D.No. 2-185, Kommulavaripalem, Pedapatnam lanka, Mamidikuduru Mandal changing my name from **Gundabathula Setamahalakshmi** (Old Name) to **Gundabattula Sita Maha Lakshmi** (New Name) shall hence forth I am being called as **Gundabattula Sita Maha Lakshmi** (New Name) for all purposes.

పట్టాదారు పాస్‌బుక్ పడిపోయినది

పూసల ప్రకాశం, S/o. వీర్రాజు అను నాకు గొల్లప్రోలు మండలం, తాటిపర్తి గ్రామంలో సర్వే నెం. 153-2బి లో పట్టా నెం. 971లో 0.55 సెంట్లు వ్యవసాయ భూమి కలదు. సదరు భూమికి చెందిన **పట్టాదారు పాస్‌బుక్ నెం. 04219-080547** ను ది. 08-01-2024వ తేదీన మా ఇంటి నుండి గొల్లప్రోలు తహశీల్దారు కార్యాలయానికి నేను ద్విచక్ర వాహనంపై కవరులో పెట్టుకొని వెళ్ళుచుండగా సదరు పట్టాదారు పాస్‌బుక్ పెట్టిన కవరు మార్గ మధ్యలో ఎక్కడో పడిపోయినది. చుట్టుప్రక్కల ఎంత వెతికినా దొరకలేదు. దొరికినవారు ఈక్రింది చిరునామాకు అందజేయగలరు.

ఇట్లు: పూసల ప్రకాశం, S/o. వీర్రాజు, డోర్ నెం. 3-1-35, కృష్ణుడి గుడి వీధి, తాటిపర్తి గ్రామం, గొల్లప్రోలు మండలం, కాకినాడ జిల్లా, సెల్: 9949727684

ఐ.డి. కార్డు పడిపోయినది

పిఠాపురం మండలం, వెల్దుర్తి గ్రామానికి చెందిన బస్వా రాజా, S/o. సూరిబాబు అను నేను HDFC HallMark Finance Services రాజమహేంద్రవరంలో రికవరీ ఏజెంట్‌గా పనిచేస్తున్నాను. ది. 26-2-2024వ తేదీన పిఠాపురం నుండి మా ఇంటికి వెళ్ళుచుండగా సదరు సంస్థ ఐ.డి. కార్డు మార్గ మధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. దొరికినవారు ఈక్రింది చిరునామాకు అందజేయగలరు.

**ఇట్లు: బస్వా రాజా
S/o. సూరిబాబు
వెల్దుర్తి గ్రామం, పిఠాపురం మండలం
కాకినాడ జిల్లా, సెల్: 90143 03554**

CHANGE OF NAME

I, undersigned **Gundabathula Srini Govindarao** (Old Name) S/o. Late Koteswararao, R/o.D.No.2-185, Kommulavaripalem, Pedapatnam lanka, Mamidikuduru Mandal changing my name from **Gundabathula Srini Govindarao** (Old Name) to **Gundabattula Srini Govindarao** (New Name) shall Hence forth I am being called as **Gundabattula Srini Govindarao** (New Name) for all purposes.

ప్రకటన

మహారాజశ్రీ అమలాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

H.M.O.P. 120/2022

Between:
కాశి రజనికుమారి **-పిటీషనరు**

Vs

కాశి రాంప్రసాద్, S/o. భూషణం, వయస్సు 45 సం။లు, డో.నెం. 2-41, పల్లాలమ్మ గుడి, గాడిలంక, ముమ్మిడివరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. **-రెస్పాండెంటు**

యిందుమూలంగా తెలియచేయునది ఏమనగా, పై నెంబరు పిటీషనులో పిటీషనరు రెస్పాండెంటుకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ ప్రకటన ద్వారా తెలియచేయుచున్నారు. కావున మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 18-03-2024 సం॥ తేదీన ఉదయం 10.30 గం॥** లగాయితు వ్యక్తిగతంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియచేసుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)

పెనుమాల ప్రకాశరావు
అమలాపురం — అడ్వకేట్, అమలాపురం
ది.01-3-2024 — సెల్: 9949085747

మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. 27/2022 in O.S. 193/2021

Between:
కలిగట్ల నాగేశ్వరరావు ***...Decree Holder***

Vs

భీమునిని నారాయణమ్మ ***...Judgement Debtor***

వేలం ప్రకటన

పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని **ది. 28-03-2024వ తేదీన ఉదయం 10.30 నిమిషముల** లగాయితు పై కోర్టులో వేలం వేయబడును. కావలసినవారు డిక్రీ హోల్డర్‌ని కాని, వారి తరపు అడ్వకేట్ వారి ఆఫీస్ నందు కాని లేక పై కోర్టులో కాని వివరములు తెలుసుకొని పాడుకోవచ్చును.

షెడ్యూలు

తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట సబ్ రిజిస్ట్రార్ పరిధిలో గల జగ్గంపేట మండలం, జగ్గంపేట గ్రామపంచాయతి పరిధిలో గల జగ్గంపేట గ్రామం తాలూకు సర్వే నెంబర్ 286/1 మరియు 286/2 లలో ప్లాటు నెంబర్ 12రు చ॥గ॥ 156 లేక చ॥మీ॥ 130-13లు ఖాళీ నివేశన స్థలము అందులో గల పాత డోరు నెంబర్ 2-134రు, మరియు కొత్త డోరు నెంబర్ 2-144, పంచాయతీ అసెస్మెంట్ నెం. 497రు గల ఆర్‌సిసి స్లాబ్ డాబా బిల్డింగ్‌కు హద్దులు మరియు కొలతలు.

తూర్పు: నైనపు మరిడయ్య గారి స్థలం - 31 1/2 అడుగులు. **దక్షిణం:** వైభోగుల వీరబాబు గారి స్థలం - 45 అడుగులు. **పడమర:** పన్నెండు అడుగులు వెడల్పు గల రోడ్ - 31 అడుగులు. **ఉత్తరం:** పక్కుర్తి రాము గారి స్థలం - 45 అడుగులు.

సదరు హద్దుల మధ్యస్థమైన చ॥గ॥ 156లు ఖాళీ నివేశన స్థలము, అందలి ఆర్.సి.సి. డాబా బిల్డింగ్ మరియు అన్ని విధములైన ఈజిమెంటరీ హక్కులతో సహా.

D.Hr. కిమ్మత్తు: రూ. 10,00,000/-
అమీనా కిమ్మత్తు: రూ. 20,00,000/-
J.Drs. కిమ్మత్తు తెలుపలేదు.

దారా శ్రీనివాస్, అడ్వకేట్
డోరు నెంబర్: 5-138, సుభాష్‌వీధి
జగ్గంపేట, సెల్: 9848222455

మహారాజశ్రీ రాజమండ్రి 9వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A. 774/2023, I.A. 1026/22
O.S. 125/2010

Between:
నల్లమిల్లి వీరవెంకట సుబ్బారెడ్డి **-పిటీషనరు**

AND

బొదెపు శ్రీనివాసు (died) LRS

R-4: బొదెపు అపర్ణ, D/o. late శ్రీనివాసు, డో.నెం. 79-2/5, తిలక్ రోడ్డు, రాజమండ్రి. **-రెస్పాండెంటు/R4**

పై నెంబరు I.A. 774/2023 గ్రంధములో శ్రీ కోర్టు వారు Pass చేసిన ఆర్డరు ప్రకారం 4వ రెస్పాండెంటుకు కోర్టు ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా ఎన్నిసార్లు LR పిటీషనులో నోటీసులు పంపినా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పేపరు పబ్లికేషను ద్వారా R4 అయిన బొదెపు అపర్ణకు శ్రీ కోర్టు వారు నోటీసు అని ఆర్డరు వేసినారు. కావున బొదెపు అపర్ణ గారు **ది. 13-3-2024వ సం॥రం తేదీన ఉదయం 10.30 గంటలకు** 9వ జిల్లా కోర్టులో హాజరు అయి ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.వి.రామచంద్రరావు
పిటీషనరు అడ్వకేటు
రాజమండ్రి — రాజమండ్రి
01-3-2024 — సెల్:9397906929

మహారాజశ్రీ రాజమండ్రి 9వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A. 775/2023, I.A. 1027/22
O.S. 126/2010

Between:
నల్లమిల్లి బుచ్చిరెడ్డి **-పిటీషనరు**

AND

బొదెపు శ్రీనివాసు (died) LRS

R-4: బొదెపు అపర్ణ, D/o. late శ్రీనివాసు, డో.నెం. 79-2/5, తిలక్ రోడ్డు, రాజమండ్రి. **-రెస్పాండెంటు/R4**

పై నెంబరు I.A. 775/2023 గ్రంధములో శ్రీ కోర్టు వారు Pass చేసిన ఆర్డరు ప్రకారం 4వ రెస్పాండెంటుకు కోర్టు ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా ఎన్నిసార్లు LR పిటీషనులో నోటీసులు పంపినా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పేపరు పబ్లికేషను ద్వారా R4 అయిన బొదెపు అపర్ణకు శ్రీ కోర్టు వారు నోటీసు అని ఆర్డరు వేసినారు. కావున బొదెపు అపర్ణ గారు **ది. 13-3-2024వ సం॥రం తేదీన ఉదయం 10.30 గంటలకు** 9వ జిల్లా కోర్టులో హాజరు అయి ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.వి.రామచంద్రరావు
పిటీషనరు అడ్వకేటు
రాజమండ్రి — రాజమండ్రి
01-3-2024 — సెల్:9397906929

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

G.O.P. 81/2023

మధ్య:
బాకి త్రివేణి, వగైరాలు **-పిటీషనర్లు**

AND

బాకి గీతా గాయిత్రి **-రెస్పాండెంటు**

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, బాకి త్రివేణి గారు వారిని ఇందులోని 3 మరియు 4 మైనరు పిటిషనర్లుకు గార్డియన్‌గా నియమించి వారి ఆస్తులను మైనర్లు ప్రయోజనార్థం అమ్ముటకు పర్మిషన్ ఇప్పించుమని కోరి ప్రార్థించుచూ GOP 81/2023 గా పిటీషను దాఖలు చేసినారు. ఎవ్వరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉన్న **ది. 25-3-2024 ఉదయం 10.30 నిమిషములకు** కాకినాడ 6వ జిల్లా కోర్టులో హాజరు అయి తెలుప వచ్చును. లేనిచో ఏ అభ్యంతరములు లేనట్లుగా పరిష్కరింపబడునని తెలియజేయడమైనది.

వై.శ్రీరాములు
కాకినాడ — అడ్వకేట్, కాకినాడ
29-2-2024 — సెల్: 9701857162

PUBLICATION

IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT : Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM
ARBEP No.248 of 2022 In AC No: 1073 of 2012

Between:
Shriram Transport Finance Co., Ltd. Amalapuram Branch, rep by its GPA holder **B.Srinivas Reddy** ...DHr.

Vs

Gudemellanka Srinivasa Rao & another ...JDrs
JDr No.1: Gudemellanka Srinivasa Rao, S/o.Basava Raju, D.No:1-67, Mattaparru, Malikipuram
JDr No.2: Manda Pullaiah, S/o.Sampada Rao, D.No:1-67, Mattaparru, Malikipuram

The above named D Hr company has instituted the above ARB.EP 248/2022 against you, and the same stands posted to **22-03-2024** at **10.30 AM** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.
//by the orders of the Hon'ble court//

V.R. Vidya Sankaram
Amalapuram — Advocate, Amalapuram
Dt.01-03-2024 — 98492 93793

PUBLICATION

IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT : Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM
ARBEP No.250 of 2022 In AC No: 509 of 2011

Between:
Shriram Transport Finance Co., Ltd. Amalapuram Branch, rep by its GPA holder **B.Srinivas Reddy** ...DHr.

Vs

Nitipudi Subbarayudu & another ...JDrs
JDr No.1: Nitipudi Subbarayudu, S/o.Nageswara Rao, D.No:1-243/1, Razole.
JDr No.2: Nitipudi Venkateswara Rao, S/o.Sampada Rao, D.No:1-242, Razole.

The above named D Hr company has instituted the above ARB.EP 250/2022 against you, and the same stands posted to **11-03-2024** at **10.30 AM** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.
//by the orders of the Hon'ble court//

V.R. Vidya Sankaram
Amalapuram — Advocate, Amalapuram
Dt.01-03-2024 — 98492 93793

PUBLICATION

IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT : Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM
ARBEP No.27 of 2021 In AC No: 324 of 2019

Between:
Shriram Transport Finance Co., Ltd. Amalapuram Branch, rep by its GPA holder **B.Srinivas Reddy** ...DHr.

Vs

Medicherla Naga Babu & another ...JDrs
JDr No.1: Medicherla Naga Babu, S/o.Madhava Rao, D.No:5-25, Ramarajulanka, Malikipuram (M).
JDr No.2: Kandhula Venkata Surya Prasad, S/o.Naga Bhushanam, D.No:7-174, Sivalayam Road, Ramarajulanka, Malikipuram (M).

The above named D Hr company has instituted the above ARB.EP 27/2021 against you, and the same stands posted to **11-03-2024** at **10.30 AM** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any,failing which the matter will be heard and determined in your absence exparte as per Law.
//by the orders of the Hon'ble court//

V.R. Vidya Sankaram
Amalapuram — Advocate, Amalapuram
Dt.01-03-2024 — 98492 93793

మహారాజశ్రీ తూ॥గో॥జిల్లా ప్రిన్సిపల్ జిల్లా జడ్జి, రాజమండ్రి వారి కోర్టులో

O.S. 76/22

Between:
Sanku Surendra Rao and Others ***...Plaintiffs***

AND

Konala Prathapa Reddy and Others ***...Defendants***

To:
1. Konala Prathapa Reddy, S/o. Anjaneya Reddy, Flat No. 2/12, Ashok Nagar, Door No. 57, Chennai. ***...1st Defendant***
2. Chintakayala Lakshmi Durga, W/o. Subba Rao, Flat No. S-3, Bhanu Towers, Jawaharlal Nehru Road, Rajahmundry. ***...4th Defendant***
3. Puvaladas Bhaskara Naga Durga Gangadhar, S/o. Venkata Rao, Prasanthi Nagar, Kondapur Police Academy, Serilingampalli, Rangareddy Dist., State of Telangana. ***...5th Defendant***

పై నెంబరు దావాలో 1, 4, 5 ప్రతివాదులు అయిన మీకు దావా సమన్సు అమలు జరుగు నిమిత్తం **18-3-2024వ తేదీకి వాయిదా అయి ఉన్నది.** ఈ దావా విషయమై మీకు ఏమయినా ఆక్షేపణలు ఉన్నచో వాయిదా రోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయి తెలియపర్చుకోవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

మద్దూరి శివ సుబ్బారావు
మద్దూరి శివరామ శశిభూషణ్
అడ్వకేట్లు, రాజమండ్రి